ఇక కొత్త కిక్కు..!

- ప్రయివేటు మద్యం దుకాణాలకు టెండర్
- అనంతలో 136...
- శ్రీ సత్యసాయిలో 87..
- 11న లాటరీ
- గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ అమలుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు మద్యం దుకాణాలకు 2014 తరహాలో ప్రయివేటు దుకాణాలనే ఏర్పాటు చేయనుంది. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం మద్యం దుకాణాలను ఏర్పాటు చేసింది. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. నాణ్యమైన మద్యం లభించేదన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఎన్నికల సమయంలో నాణ్యమైన మద్యం తీసుకొస్తామని టిడిపి ప్రకటించింది. ఇందుకు అనుగుణంగా పాత పాలసీలో మార్పులు తీసుకొచ్చింది. ఇక ప్రయివేటుకే మద్యం అమ్మకాలను అప్పగిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.

గెజిట్ నోటిఫికేషన్

అనంతపురం జిల్లాలో 136 మద్యం దుకాణాలు, సత్యసాయి జిల్లాలో 87 మద్యం దుకాణాలకు రెండు జిల్లాల్లోనూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ మేరకు టెండరు వేయదలుచుకున్న వారు ఒక్కో అప్లికేషన్‌కు రెండు లక్షల రూపాయలకు చెల్లించాల్సి ఉంటుంది. ఇది నాన్ రిఫండబుల్‌గా ఉంటుంది. టెండర్లో ఇంత పెద్దఎత్తున ధరను నిర్ణయించడం గమనార్హం. ఈనెల తొమ్మిదవ తేదీలోపు టెండరులో పాల్గొనే వారు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులను ఆఫ్‌లైన్‌లో అనంతపురం జిల్లాలోని తొమ్మిది ఎక్సైజ్ పోలీసు స్టేషన్లలో దరఖాస్తు చేసుకోవాల్సి వస్తుంది. ఈనెల 11వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు కలెక్టరేట్‌లో లక్కీ డ్రా తీస్తారు. ఈ వచ్చిన వారు ఏడాదికి సుమారు రూ.80 లక్షల వరకు డిపాజిట్ కట్టాల్సి ఉంటుంది. రెండేళ్ల కాలపరిమితితో ఈ మద్యం దుకాణం లైసెన్సును మంజూరు చేయనున్నారు.

అప్లికేషన్ ఫీజూ అధికమే..

మద్యం దుకాణంలో లైసెన్సు పొందేందుకు దరఖాస్తు చేసుకునే వారు చెల్లించాల్సిన ఫీజు ఏకంగా రెండు లక్షలు పెట్టడంతో లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకుందామనుకునే వారి కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. అంతకు మునుపు రూ.25 వేలు ఉండేది. ఇప్పుడు ఏకంగా రెండు లక్షల రూపాయలు పెట్టడంతో దరఖాస్తు చేసుకోవాలంటేనే వెనకడుగు వేసే విధంగా ఉన్నారు. కొద్ది మంది నాయకులు మాత్రం గ్రూపుగా ఏర్పడి ముందుగానే రింగ్ అయ్యేందుకు సిద్ధమవుతుండటం గమనార్హం. అందరూ దరఖాస్తుకుని ఎవరికొచ్చిన భాగస్వామ్యులు అవుదామన్నట్టుగా మంతనాలు చేసుకునే పనిలో ఉండటం గమనార్హం.

నిరుపయోగం.. వాణిజ్య సముదాయం..!

ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే ఎక్కడా లేని విధంగా దాదాపు 9 ఎకరాల్లో హిందూపురం పట్టణ నడిబొడ్డున పురపాలక సంఘం దాదాపు రూ.30 కోట్లు వెచ్చించి నూతన వాణిజ్య భవన సముదాయాన్ని నిర్మాణం చేశారు. ఓ సారి ప్రారంభించిన భవనాలను ఏడాది క్రితం రెండవ సారి కూడా ప్రారంభించారు. షాపుల నిర్వహణకు సంబంధించి వేలం పాటలు వేసి రెండు సంవత్సరాలు గడిచింది. దీనిని రెండోసారి ప్రారంభించి ఏడాది పూర్తి అయినప్పటికీ వ్యాపారులు వాణిజ్య సముదాయ భవనంలో గదులు తీసుకున్న వ్యాపారులు ఏ ఒక్కరూ అందులో వ్యాపారాలు ప్రారంభించ లేదు. దీనికి ప్రధాన కారణం అక్కడ మున్సిపల్ అధికారులు సౌకర్యాలు కల్పించక పోవడంతోనే వ్యాపారులు అక్కడికి వచ్చేందుకు సుముఖ చూపడం లేదు.

వాణిజ్య భవన సముదాయం ముందు కొనసాగుతున్న వ్యాపారులు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ శిథిల భవనంలో ఉందని 2016లో అప్పటి టిడిపి ప్రభుత్వం దానిని పడగొట్టి అదే స్థానంలో నూతనంగా అన్ని సౌకర్యాలతో సుమారు రూ.100 కోట్లతో కూరగాయల మార్కెట్‌తో పాటు వాణిజ్య సముదాయం, చికెన్, మటన్, చేపలు, పూలు, పండ్లు ఇలా ప్రతి ఒక్కటీ అక్కడే ప్రజలకు అందే విధంగా నిర్మాణం చేస్తామని చెప్పారు. దీంతో పాటు అప్పటికే అక్కడ వ్యాపారాలు చేస్తున్న వారికి ప్రాధాన్యత ఇచ్చి ఎటువంటి గుడ్‌విల్ లేకుండా గదులు కేటాస్తామని చెప్పారు. అయితే నిర్మాణానికి రూ.100 కోట్లు కాదుకదా కనీసం రూ.50 కోట్లతో కూడా మార్కెట్ నిర్మాణం చేపట్టలేకపోయారు. చివరకు ఎన్నికలు సమీపించడంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు, పురపాలక సంఘం రూ.3కోట్లు, గుడ్‌విల్ రూపంలో రూ.10కోట్లు మొత్తం రూ.23 కోట్లతో మార్కెట్ నిర్మాణం ప్రారంభించారు. పనులు ఇంకా పూర్తి కాకముందే అప్పటి, ఇప్పటి ఎమ్మెల్యే బాలకృష్ణ చేతుల మీదుగా 2019లో ఎన్నికల ముందు ప్రారంభించారు. 2019 ఎన్నికల అనంతరం టిడిపి అధికారం కోల్పోయింది. దీంతో ఇక్కడ బాలకృష్ణ ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ ప్రారంభించిన మార్కెట్‌ను పట్టించుకోలేదు. అలా ప్రారంభించి రెండు సంవత్సరాలు గడిచినా మార్కెట్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. అనంతరం హిందూపురానికి వచ్చిన మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పాలకవర్గ సహకారం, అప్పటి నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ సూచన మేరకు మార్కెట్ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేశారు. దీంతో పాటు బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. కూరగాయాల వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేసి దానిని సైతం ప్రారంభించి, కూరగాయాలు, ఆకుకూరలు, పండ్లు, పూల వ్యాపారాలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ వచ్చారు. అయితే వాణిజ్య సముదాయంలో అవసరమైన సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించలేదని ఆరోపిస్తూ వ్యాపారులు వాణిజ్య సముదాయంలో వ్యాపారాలు ఇంత వరకు వారి వ్యాపారాలు అక్కడ ప్రారంభించలేదు.

వసతుల లేమితో వ్యాపారుల విముఖత
కోట్లు ఖర్చు చేసినా వృథగానే భవనాలు
వినియోగంలోకి తెస్తే మున్సిపాల్టీకి ఆదాయం

సౌకర్యాలు కల్పిస్తే నెలకు రూ.18లక్షలు ఆదాయం

పురపాలక సంఘం అధికారులు, పాలక వర్గం నూతనంగా నిర్మాణం చేసిన వాణిజ్య సముదాయం, మార్కెట్‌లో వ్యాపారులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తే పురపాలక సంఘానికి నెలకు సుమారు రూ.18లక్షలు ఆదాయం వస్తుంది. దీంతో పాటు మార్కెట్ కింద ఎటువంటి అనుమతులు లేకుండా పూల వ్యాపారాలు చేస్తున్నారు. వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించి, వేలం పాట ద్వారా వారికీ స్థలం కేటాయిస్తే మరింత ఆదాయం పెరుగుతుంది. ఈ విధంగా పాలక వర్గం, అధికారులు అడుగులు వేస్తే పురపాలక సంఘానికి ఆదాయం పెరుగుతుంది.

పింఛన్ సొమ్ముతో సర్వేయర్ పరార్

ఉరవకొండ : లబ్ధిదారులకు 1వ తేదీన అందించాల్సిన ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ సొమ్ముతో ఓ సచివాలయ సర్వేయర్ పరారైన ఘటన విడపనకల్లు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... విడపనకల్ మండలం కేంద్రం సచివాలయం-2లో సర్వేయర్‌గా ఇదయతుల్లా విధులు నిర్వహిస్తున్నారు. పింఛన్ల పంపిణీ నిమిత్తం ఈయనకు అధికారులు రూ.2.52 లక్షలను అందించారు. మంగళవారం ఉదయం 11గంటలైనప్పటికీ ఆయన సచివాలయంకు రాలేదు. అతనికి ఫోన్ చేసినా అందుబాటులోకి రాలేదు. దీంతో సచివాలయ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా అధికారులు పింఛన్ల పంపిణీకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి అందించారు.

సచివాలయ నిధులు దుర్వినియోగం..?

ప్రజాశక్తి - పరిగి

మండలంలోని శ్రీరంగరాజుపల్లి సచివాలయ పంచాయతీ కార్యదర్శి నిధులు దుర్వినియోగం చేసిందన్న ఆరోపణలు వినపడుతున్నాయి. ప్రస్తుతం మెటర్నరీ సెలవులో ఉన్న పంచాయతీ కార్యదర్శి నజ్మా నిధులు దుర్వినియోగం చేసినట్లు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. గత ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పంచాయతీల అభివృద్ధిలో భాగంగా చివరి ఏడాదిలో 15 ఫైనాన్స్ నిధులు విడుదల చేశారు.ఈ నిధుల వినియోగంలో కొన్ని పంచాయతీల అధికారులు అభివృద్ధికి వినియోగించి ఉంటే మరికొందరు తమ సొంత లాభానికి వినియోగించుకుని నిధులను దుర్వినియోగం చేశారు. ఈ కోవలోనే మండలంలోని శ్రీరంగరాజుపల్లిలో మెటర్నరీ సెలవులో ఉన్న సెక్రటరీ ఉందన్న విమర్శలు వినపడుతున్నాయి. మండలంలోని శ్రీరంగరాజుపల్లి సచివాలయం సెక్రటరీ నజ్మా రెండు సంవత్సరాలుగా గ్రేట్ 5 సెక్రటరీగా పనిచేస్తూ ఉన్నారు. ఈ పరిధిలో పనులు గుర్తించడం పనులకు అవసరమైన ఎస్టిమేట్ వేయడం వీరి పరిధిలో ఉంటుంది. తానే పనులకు అయ్యే బిల్లులను అధికారికంగా డ్రా చేసే అవకాశం కూడా లేకపోలేదు. ఈ నేపథ్యంలో ఆ అధికారి మరో అధికారితో కలసి పంచాయతీలో పలు పనుల పేరుతో రూ. 7 లక్షల వరకు నగదును డ్రా చేసిందన్న ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. నిధుల దుర్వినియోగంపై సోషల్ మీడియాలో పలు పోస్టులు వైరల్ అవడంతో ఈ నగదు రికవరీ పై సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఓటర్ల సర్వే ప్రక్రియ 99.32 శాతం పూర్తి : కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

విడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్, తదితరులు

జిల్లాలో ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ 99.32 శాతం పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. ఏపీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ సీఈవో వివేక్ యాదవ్ ఓటర్ల జాబితా తయారీకి అభ్యంతరాల స్వీకరణపై కలెక్టర్లతో మంగళవారంవీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి నిర్దేశించిన గడువులోగా కార్యక్రమాలన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్ తో పాటు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఒకొండయ్య, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మైముద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో సవరణ కోసం 1 . 40లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిని సవరించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వారంలోగా పరిష్కరిస్తామని కలెక్టర్ వివరించారు.

శానిటరీ వర్కర్లను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

కొత్తచెరువు ప్రభుత్వాసుపత్రిలో పనిచేసే శానిటరీ వర్కర్స్‌ను వెంటనే విధుల లోకి తీసుకోవాలని లేబర్ కోర్టు నుండి ఉత్తర్వులు అందినట్లు శ్రీ సత్య సాయి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి సాకే వెంకటేష్ తెలిపారు. వారికి రావాల్సిన బకాయిలు, ఉద్యోగ భద్రత కోసం లేబర్ కోర్టును ఆశ్రయించారన్నారు. లేబర్ కమిషనర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు వారిని ఈనెల 7 న విధుల్లోకి చేర్చుకోవాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు సాకే వెంకటేష్ మాట్లాడుతూ సంఘం ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించవచ్చు నని తెలిపారు. ఈ సందర్భంగా శానిటరీ వర్కర్స్ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ కార్యదర్శిగా జానకంపల్లి సరోజమ్మ, సహాయ కార్యదర్శిగా ఈశ్వరమ్మ , సభ్యులుగా సాకమ్మ, పెద్దక్క, పార్వతి, లక్ష్మీని ఎన్నుకున్నారు.

డిఎంఎ సర్క్యులర్ అమలు చేయాలి

ప్రజాశక్తి - కదిరి టౌన్

విజయవాడ వరదల సందర్భంగా ముంపునకు గురైన ప్రాంతాలలో పారిశుధ్య పనుల కోసం కదిరి నుంచి వెళ్లిన మున్సిపల్ కార్మికులకు డిఎంఎ సర్క్యులర్ ప్రకారం రెండు జతల బట్టలు, కూలి డబ్బులు ఇవ్వాలని సిఐటియు నాయకులు జగన్మోహన్ డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం మునిసిపల్ డీఈకి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు)ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాలకృష్ణ, తిరుపాలు, జనార్ధన్, చిన్నకృష్ణ, రాజు, రామాంజులు సిఐటియు నాయకులు రామ్మోహన్, ముస్తాక్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, తదితరులు

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మడకశిర

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తెలిపారు. మంగళవారం పట్టణములోని రహదారులు విశ్రాంతి భవనంలో నియోజకవర్గ ఐటీడీపీ సోషల్ మీడియా వారియర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్నత ప్రతి సంక్షేమ పథకం గ్రామస్థాయిలో ప్రతి ఇంటికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి బిఎస్. గురుమూర్తి మండల కన్వీనర్లు మద్దనకుంటప్ప, లక్ష్మీనారాయణ, దాసి రెడ్డి, కుమారస్వామి, గణేష్, మనోహర్, జడ్పిటిసి ఉమేష్, కాంతరాజు, నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో 97.03 శాతం పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లావ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మొదటి రోజు 97.03 శాతం పంపిణీ చేయడం జరిగిందని డిఆర్‌డిఎ పీడీ నరసయ్య తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పింఛన్ల పంపిణీ సజావుగా సాగిందన్నారు. జిల్లాలో 2,76,238 మంది పింఛన్ దారులకు పంపిణీ జరిగిందన్నారు. మిగిలిన వారికి బుధవారం పంపిణీ చేస్తామని పీడీ తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన నూతన ఆర్డీవోలు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న ఆర్డీవో

నూతన ఆర్డీవోలుగా నియమితులైన వారు కలెక్టర్‌ను మంగళవారం కలిశారు. ధర్మవరం ఆర్డీవో మహేష్, పెనుకొండ ఆర్డీవో ఆనంద్ కలెక్టర్ టిఎస్ చేతన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కలెక్టరేట్లో నూతన ఆర్డీవోలు కలెక్టర్లు కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు.కలెక్టరేట్ నుంచి తగిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

ప్రతి విద్యార్థీ ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలి

ప్రతిభా విద్యార్థికి సర్టిఫికెట్ అందజేస్తున్న జెవివి నాయకులు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని ఎంఇఒ గోపాల్‌నాయక్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎన్‌జిఒ హోంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్కిఇ ఎంఇఒ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వం అలవరచు కోవాలని, తద్వారా మూఢ నమ్మకాలను నిర్మూలించడం వీలవుతుందని అన్నారు. అనాదిగా వస్తున్న మూఢనమ్మకాలను విడచి పెట్టి ఆధునిక శాస్రీయ సమాజం నిర్మించడానికి విద్యార్థులే ముఖ్యమైన పాత్ర పోషించాలన్నారు. జెవివి జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ అదిశేషు మాట్లాడుతూ వందల వేల కిలోమీటర్లు ప్రయాణించి గురి తప్పకుండ లక్ష్యాన్ని చేధించగల మీసైల్స్‌ను జలంతార్గాములను తయారు చేసిన సైన్స్ ఒక వైపు వుంటే, అదే సైన్స్ ను ఉపయోగించు కొని మూఢ నమ్మకాలను వ్యాప్తి చేయడం శోచనీయం అన్నారు. పాలకులే పని గట్టుకొని మూఢ నమ్మకాలను ప్రోత్సహించం ద్వారా రాజ్యాంగం లోని 51 ఆర్టికల్‌ను అపహాస్యం చేస్తున్నారన్నారు. మూఢ నమ్మకాలు లేని సమాజం కోసం ప్రయత్నం చేస్తున్న జెవివి కృషి అభినందనీయమన్నారు.

పెనుకొండ టౌన్ : పట్టణంలోని సిద్దార్థ స్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో 11 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నుంచి 33 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. రాంపురం స్కూల్స్, గ్లోబల్ జెన్ స్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. వీరు ఈ నెల 27న జరిగే జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు అర్హత సాధించారు. కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి హరి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, సిద్దార్థ స్కూల్ కరస్పాండెంట్ లింగారెడ్డి, ఘనగిరి ఇలియాజ్, ఉపాధ్యాయులు రమణమూర్తి, నరసింహులు, వీరాంజినేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మడకశిర : పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో మంగళవారం మండల స్థాయి చెకుముకి ట్యాలెంట్‌టెస్టు నిర్వహించారు. ఇక్కడ ప్రతిభ కనపర్చిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ భాస్కర్ , జెవివి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ప్రతి ఏటా జెవివి ఆధ్వర్యంలో చెకుముకి ట్యాలెంట్ టెస్టును నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బి.నరసారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కదిరి మండల పాఠశాల స్థాయి చెకుముకి పరీక్షల విజేతలకు పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనపర్చిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్. లియాకత్ అలీ, జన విజ్ఞాన వేదిక నాయకులు, ఎస్.గౌస్ మోదీన్, పి.ఉషారాణి, మదన్ మోహన్ రెడ్డి, రామకష్ణారెడ్డి, మనీష్ వర్మ పాల్గొన్నారు.

బుక్కపట్నం :విద్యార్థులు చదువులతో పాటు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని ఎంఇఒ గోపాల్ నాయక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు , శాస్త్రీయ సాంకేతిక రంగాల్లో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వనజ, జన విజ్ఞాన వేదిక సభ్యులు నాగరాజ వర్మ, రాజేంద్ర ప్రసాద్, గాయిత్రి , ఉపాధ్యాయులు బాబయ్య, చంద్రశేఖర్, శిరీష, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ప్రశ్నాపత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివేకానందమూర్తి విడుదల చేశారు. విద్యార్థులలో శాస్త్రీత దృక్పథాన్ని పెంపొందించడం జేవీవీ లక్ష్యం అని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు ఆలీముల్లా, కార్యదర్శి సురేష్, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన సైన్సు ఉపాధ్యాయులు పెద్దారెడ్డి, ఆనంద్ రెడ్డి, ఇమ్రాన్‌భాష తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : మండలంలోని తురకలపట్నం జడ్పీహెచ్ స్కూల్‌లో మండలస్థాయి చెకుముకి ట్యాలెంట్ టెస్టును నిర్వహించారు.ఇక్కడ ప్రతిభ కనపర్చిన విద్యార్థులు అక్టోబర్ 27 వ తేదీన జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శివరాం తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : విద్యార్థులు విద్యార్థి దశ నుంచే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలను పట్టణంలోని అల్ హీ లాల్ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఇఒ గంగప్ప, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మురళీమోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్బర్ షరీఫ్ లు పాల్గొని ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. జెవివి అధ్యక్షులు రామకృష్ణ మండల స్థాయిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థుల పేర్లను వెల్లడించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఇఒ గంగప్ప బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు నారాయణస్వామి, ఓబులేషు, నాగరాజ గుప్తా, ఉగ్రప్ప, గంగిరెడ్డి, అబ్దుల్ హక్, ఉపాధ్యాయులు సిద్ధగిరి శ్రీనివాసులు, ప్రకాష్, శిరీషా, చంద్రశేఖర్ రెడ్డి, నరసింహులు, సయ్యద్ ఇస్మాయిల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్లంబర్లకు న్యాయం చేయాలి : సిపిఎం

సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం పుట్టపర్తి రహదారి చెన్నకేశవపురం దగ్గర ప్లంబర్స్ అసోసియేషన్ వారికి సంబంధించిన కట్టడాలు కూల్చివేత సంఘటన లో ప్లంబర్స్ కి వెంటనే న్యాయం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న డిమాండ్ చేశారు. ధర్మవరం రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 650 రెండో లెటర్ లో 2004సంవత్సరంలో ప్లంబర్ల కి రెండు సెంట్లు చొప్పున ప్లాట్లు మంజూరు చేశారన్నారు. కానీ ఇదే సర్వే నెంబర్ ఇదే స్థలము లోనే నలుగురు వ్యక్తులు తమకు కూడా ఇక్కడ హక్కు వున్నదని అడ్డగిస్తున్నారు. ఈ విషయంపై ప్లంబర్లు కోర్ట్ ను ఆశ్రయించగా కోర్టు 2023 వ సంవత్సరములో ప్లంబర్ల కు అనుకూలంగా ఈ స్థలాల మీద తీర్పు ఇచ్చింది. తీర్పు వచ్చినా కూడా ఆ నలుగురు వ్యక్తులు కబ్జా కొనసాగుస్తుండగా అప్పటి వైసీపీ ప్రభుత్వ వ్యక్తులు కలుగజేసుకొని రాజీ పూర్వకంగా పరిష్కారం చేసుకున్నామన్నారు. భవన నిర్మాణాలు చేసుకుంటున్న సమయంలో సోమవారం గొడుగు నాగరాజు, సోము, బాలకృష్ణ యాదవ్ అక్కడికి జెసిబి, హిటాచీ లాంటి యంత్రాలు తెచ్చి కట్టడాలు కూల్చారన్నారు. దీంతో తమకు రూ. 15 లక్షలవరకు నష్టం వాటిల్లిందన్నారు. ప్లంబర్లకి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న, పట్టణ నాయకులు శేషంపల్లి మారుతీ, సీనియర్ నాయకులు ఎస్ ఏచ్ బాషా, సి ఐ టి యు మండల కన్వీనర్ జెవి. రమణ, కో కన్వీనర్ టి అయూబ్ బాషా, చేనేత కార్మిక సంఘం నేత గుంపు హరి తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ మంజమ్మకు కాంస్య పతకం

మహిళా కానిస్టేబుల్‌ను అభినందిస్తున్న ఎస్పీ

ప్రజాశక్తి-హిందూపురం

ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ విభాగం యోగ మహిళ పోటీల్లో కాంస్య పతకం సాధించిన మహిళా కానిస్టేబుల్ మంజమ్మను జిల్లా ఎస్‌పి వి.రత్న తన కార్యలయంలో అభినందించారు. హిందూపురం గ్రామీణ ఆప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న మహిళా కానిస్టేబుల్ మంజమ్మ చండీఘడ్ రాష్ట్రంలోని భిలాయి పట్టణంలో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ యోగ మహిళ పోటీల్లో ప్రతిభ కనబరిచి మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించారు. మంజమ్మ తాను సాధించిన పతకంతో మంగళవారం జిల్లా ఎస్‌పి వి. రత్నను ఎస్‌పి చాంబర్ లో కలిశారు. మంజమ్మ పతకం సాధించి రాష్ట్ర స్థాయిలో శ్రీ సత్య సాయి జిల్లా పోలీస్ ప్రతిష్టను పెంచిందని ఎస్పీ అన్నారు. మంజమ్మను ప్రత్యేకంగా అభినందించడంతో పాటు జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలని, ఆకాంక్షిస్తూ రివార్డుకు ఎంపిక చేస్తున్నట్లు ఎస్‌పి తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఇన్‌ఛార్జి డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్‌ఐ వలి, డిసిఆర్‌బి సిఐ శ్రీనివాసులు, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

పెనుకొండలో నిర్వహించిన పొలంబడిలో రైతులు, అధికారులు

నంబులపూలకుంట: మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రైతు రఘునాథ రెడ్డి సాగుచేసిన వరి పంట, టిఎన్ కొత్తపల్లిలో నరసింహారెడ్డి సాగుచేసిన వేరుశనగ పొలాలను పరిశీలించారు. పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఓతో పాటు పశు సంవర్ధక, పట్టు పరిశ్రమ, ప కృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

లేపాక్షి : మండలంలోని కల్లూరు రైతు సేవ కేంద్రం నాయన పల్లి పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగాఎడిఎ అల్తాఫ్ అలీ ఖాన్ మాట్లాడుతూ పంటయాజమాన్య పద్దతుల గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎఒ శ్రీలత, సెరికల్చర్ ఆఫీసర్ చంద్రమోహన్ , పశుసంవర్ధక శాఖ అధికారి జయ శ్రీ , ఉద్యాన విస్తరణ అధికారి లక్ష్మీనారాయణ , సేంద్రీయ వ్యవసాయ సిబ్బంది రాములు,రైతులు పాల్గొన్నారు.

పరిగి : మండలంలోని పైడేటి ఎర్రగుంట గ్రామాలలో వ్యవసాయ శాఖ ,సిరి కల్చర్ శాఖ సౌజన్యంతో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఎస్ విజయ భారతి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ అధికారి నంజుండరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు లలిత, పావని, రైతు సేవ కేంద్రం సిబ్బంది సింధు, అనసూయ గ్రామ రైతులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండల పరిధిలోని కటకం వారి పల్లి ఎర్రజేనుపల్లి తదితర గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ సత్యానారాయణ పంటసాగుపై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో లక్ష్మిప్రియ, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

గుడిబండ : మండలంలోని శంకరగల్లు రాళ్లపల్లిలో ఎఒ వీరనరేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులకు పంట యాజమాన్య పద్దతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శంకరగల్లు సర్పంచి నరేంద్ర, సిరికల్చర్ అధికారి ముత్తయ్య, రైతు సేవా కేంద్రం అధికారి నరేష్, ప్రసన్నకుమార్, వెటర్నరీ అసిస్టెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : మండలంలోన పెనుకొండ, ఎర్రమంచిల్లో మంగళవారం వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెనుకొండ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కె. స్వయంప్రభ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎడిఎ పంటయాజమాన్య పద్దతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములు, ఉద్యానవన శాఖ అధికారి శ్రీ రాంప్రసాద్, ఎఒ కెసి.చందన, జిల్లా శిక్షణాధికారి సాకప్ప, వ్యవసాయ విస్తరణ అధికారి యం.అశోక్ కుమార్, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఆయా గ్రామాల రైతులుపాల్గొన్నారు.

నల్లమాడ : మండలంలోని పులగూరుపల్లి, తోలేటివారిపల్లిలో అధికారులు పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులకు రైతులకు పంటసాగుపై పలు సూచనలు చేశారు.

హెల్త్‌క్యాంప్‌లో ఎమ్మెల్యే, మాజీ మంత్రి తదితరులు

సత్యసాయిబాబా సేవలు వెలకట్టలేనివి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి సత్యసాయి బాబా చేసిన సేవలు వెలకట్టలేనివి అని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. ప్రతినెల సత్య సాయి బాబా సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే హెల్త్ క్యాంప్ కార్యక్రమం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు నాయకులు ఈసందర్భంగా హెల్త్ క్యాంప్‌ను సందర్శించారు. సత్యసాయి బాబా మానవాళికి అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ విజయ్ కుమార్, నాయకులు ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి, బొమ్మయ్య, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే అడ్డుకుంటాం : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవు రోజుల్లో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులు తరగతులను నిర్వహిస్తే అడ్డుకుంటామని అందుకు పూర్తి బాధ్యత విద్యాశాఖ అధికారులు వహించాల్సి ఉంటుందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఇఒ గంగప్పను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులను ప్రకటించిందన్నారు. అయితే కొన్ని కార్పొరేట్, ప్రయివేటు విద్యా సంస్థలు ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయకుండా ప్రత్యేక తరగతుల పేరుతో పాఠశాలలను నిర్వహిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి అలాంటి విద్యా సంస్థలకు నోటీసులు ఇచ్చి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, పవన్, హుసేన్, ఆఫ్రిద్ హుస్సేన్, విశ్వనాథ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి -చెన్నేకొత్తపల్లి

మండలంలోని మేడాపురం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మంగళవారం వైద్యులుఉరుకుందప్ప ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. దాదాపు 450 మంది పిల్లలకు కంటి పరీక్షలు చేయగా 15 మందికి అద్దాలు అవసరమని నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ ఆఫీసర్ సికిందర్, సిహెచ్ఒ మౌనిక, ఎఎన్ఎం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన డీఎస్పీ

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

పెనుకొండ డీఎస్పీ వెంకటేశ్వర్లు ఎంపీ పార్థసారధిని ఆయన కార్యాలయంలో మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

అక్టోబర్ ఒకటిన ప్రపంచవృద్ధుల దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి లోని సత్యసాయి వృద్ధాశ్రమంలో మంగళవారం వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది పుట్టపర్తి లోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు బిపి, షుగర్ , మెంటల్ హెల్త్, పక్షపాతం స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నివేదిత, జిల్లా వైద్యులు బాలాజీ నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జ్యోత్స్న, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, లలిత కుమారి, విజయభాస్కర్, రాధ, అపర్ణ, సుస్మిత, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ చౌకధాన్యపు దుకాణాలు ప్రారంభం

ప్రజాశక్తి -ధర్మవరంరూరల్

పట్టణంలోని పలు చౌక ధాన్యపు దుకాణాలను జనసేన నాయకులు చిలకం మధుసూదన్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఏడవ వార్డు పేరూరు శ్రీనివాసులు, 36 వ వార్డు కొత్త పేట చంద్రశేఖర్, 37 వ వార్డు మారుతీ నగర్ బెస్త శ్రీనివాసులు, 23 వ వార్డు ఈడిగ వెంకటేష్, దుర్గానగర్ 30 వ వార్డు తలారి ప్రతాప్‌కి చెందిన దుకాణాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్ రెడ్డి, రాజారెడ్డి, నాగసుధాకర్ రెడ్డి, జయరాం రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీతో ఉలవలు పంపిణీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

మండలంలోని వ్యవసాయ కార్యాలయాలలో రైతులకు సబ్సిడీ ఉలవలను పంపిణీ చేశారు. పట్టాదారు పాసు పుస్తకం కలిగిన రైతుకు తన వేలిముద్ర ఆధారంగా ఒక్కొక్క రైతుకు 10 కేజీలు ఉలవలను పంపిణీ చేశారు. 80శాతం సబ్సిడీ పోను 174 రూపాయలతో ఉలవలను రైతులు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకట బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థికసాయం

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీ లో గల నాగార్జున విద్యమందిర్ పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు కలసి విజయవాడ వరదబాధితుల సహాయర్థం తమ వంతు గా పదివేల రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు. వీటినిసత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

నిబంధనలు పాటించని ప్రయివేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మంగళవారం ఎంఇఒకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమం లో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పురుషోత్తం, నాగార్జున, ప్రసాద్, విజయ్ కుమార్, అమర్నాథ్ రెడ్డి హరి మంజుల నరేంద్ర, నిరంజన్ బాలాజీ పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు మంజూరు చేయండి

లేపాక్షి : మండలం కేంద్రంలోని సర్వే నెంబర్ 455-2లో గుడిసెలు వేసుకొని పది సంవత్సరాలుగా జీవిస్తున్న వారికి ఇంటిపట్టాలు మంజూరు చేయాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ సౌజన్యలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివప్ప, సహాయ కార్యదర్శులు గౌతమ్ కుమార్, మంజునాథ్, గోవింద్, నారాయణ రెడ్డి, గంగమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

కదిరి టౌన్ : రూరల్ మండలం మత్తున గారిపల్లి కి చెందిన సూరినేని రామ్మోహన భార్య సోమవారం రాత్రి మృతిచెందింది. విషయం తెలుసుకున్న వైసిపి రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరి ప్రసాద్ మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. మృతురాలి అంత్యక్రియల నిమిత్తం రూ. 10వేలను మాజీ సర్పంచి బత్తల వెంకటరమణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సురినేని వెంకటరమణ, సరినేని కిరణ్, శ్రీనివాసులు, శీన తదితరులు పాల్గొన్నారు.

అమర్‌నాథ్‌రెడ్డికి జాతీయ స్థాయి ప్రశంసాపత్రం

అనంతపురం కలెక్టరేట్ : 30 ఏళ్లుగా రక్తదానం చేయడంతోపాటు రక్తదానంపై చైతన్య కార్యక్రమాలు చేసినందుకు మానవతా రక్తదాతల సంస్థ ఛైర్మన్ తరిమెల అమర్‌నాథ్‌కు జాతీయ స్థాయి ప్రశంసాపత్రం వరించింది. మంగళవారం రాజస్థాన్ రాష్ట్రం, జైపూర్‌లో నిర్వహించిన రక్తదాన దినోత్సవ వేడుకల్లో కేంద్ర ఆరోగ్య శాఖ జాతీయ కార్యదర్శి డాక్టర్ అతుల్ గోయల్‌తో ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - కొత్తచెరువు

మండల కేంద్రంలోని చాకల వీధిలో నివాసముంటున్న శివయ్య (56) మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శివయ్యకు గత కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేదని కుటుంబసభ్యులు తెలిపారు. సిఐ ఇందిర ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - తనకల్లు

మండల పరిధిలోని నల్లగుంట్ల పల్లికి చెందిన యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. గ్రామానికి చెందిన వన్ను భార్గవ్ (25) బొలెరో వాహనం నడుపుతూ జీవనం సాగించేవాడు సోమవారం రాత్రి టమాటో లోడుతో అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండల కేంద్రంలోని టామాటో మార్కెట్లో టమోటాలు దించి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలో చీకటిమానిపల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో వన్నుభార్గవ్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపీ తెలిపారు.

ప్లంబర్స్ నిర్మాణాల కూల్చివేత ఘటనలో పోలీసుల అదుపులో నిందితులు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ఎలక్ట్రికల్ ప్లంబర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులు ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలను కూల్చివేత ఘటనలో పలువురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొడుగు నాగరాజు, సోమశేఖర్, ఎం నాగరాజుతో పాటు మరో 8 మంది పైన ధర్మవరం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ తెలిపారు. ఈ నిందితుల్లో కొంతమందిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు.

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - బత్తలపల్లి

బత్తలపల్లిలోని తాడిపత్రి రోడ్‌లో అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. నార్పల మండలం పప్పూరు గ్రామానికి చెందిన రవి వద్ద 50 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

పకడ్బందీగా దరఖాస్తుల పరిశీలన

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం ప్రో, ఎక్సైజ్ సర్కిల్ వ్యాప్తంగా మద్యం దుకాణాలకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన చేయాలని ప్రో, ఎక్సైజ్ శాఖ సిఐ లక్ష్మి దుర్గయ్య సిబ్బందికి సూచించారు. మంగళవారం స్టేషన్ పరిధిలో గల మద్యం దుకాణాల దరఖాస్తుల మీద బ్యాంకు అధికారులు, డిజిటల్ సహాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐలు. పృథ్వీరాజ్, ఎస్.ఎం. ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళం

ప్రజాశక్తి - గుడిబండ

విజయవాడ వరద బాధితులకు గుడిబండ రవీంద్ర విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది నుండి సేకరించిన సొమ్మును విరాళంగా అందజేస్తున్నట్లు పాఠశాల నిర్వాహకులు చిత్తరాజు తెలిపారు. సేకరించిన 5వేల రూపాయలకు సంబందించిన చెక్కును మంత్రి నారా లోకేష్‌కు అందజేయనున్నట్లు చెప్పారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశకి - మడకశిర

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి బ్యాట్‌మింటన్ పోటీల్లో మండల పరిధిలోని గౌడనహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కృష్ణవేణి ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు నరేంద్ర కుమార్ తెలిపారు. వారం రోజులుగా జరుగుతున్న క్రీడా పోటీల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో బ్యాట్‌మింటన్ పోటీలో తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి కి ఎంపిక కావడంతతా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - తలుపుల

మండలంలోని బట్రేపల్లిలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారమైంది. గ్రామంలో నెలకొన్న సమస్యను గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన తన సొంత నిధులతో బోరుబావిని తవ్వించి సమస్యను పరిష్కరించారని గ్రామస్తులు తెలిపారు. ఈసందర్భంగా వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

డాక్టరేట్ గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

గోరంట్ల సమీపంలోనిగుమ్మయ్య గారి పల్లికి చెందిన దేవరాజు స్వామి డాక్టరేట్ పొందినందుకు జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని సాయి ఆరామం అతిథిగృహంలో ఆయనను జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దేవరాజు స్వామి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినందున తమిళనాడు రాష్ట్రంలోని హెూసూర్ ఏషియన్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ డాక్టరేట్ రావడం నాయి బ్రాహ్మణులకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

సన్మానకార్యక్రమంలో పాల్గొన్న నాయీబ్రాహ్మణులు

సందడిగా పింఛన్ల పంపిణీ

పెనుకొండలో పింఛను అందజేస్తున్న మంత్రి సవిత

కొత్తచెరువులో పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

కదిరిలో పింఛను అందజేస్తున్న టిడిపి నాయకులు డైమండ్ ఇర్ఫాన్

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా కొనసాగింది. జిల్లాలోని ఆయా నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకుల సమక్షంలో సచివాలయ సిబ్బంది పింఛన్లను పంపిణీ చేశారు. పెనుకొండ నియోజకవర్గంలో మంత్రి సవిత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాకేంద్రమైన పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే కదిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కందికుంటతో పాటు టిడిపి నాయకులు ఆయా ప్రాంతాల్లో పింఛన్లను పంపిణీ చేశారు. మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి తదితరులు లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా 1వ తేదీన ఇంటివద్దనే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్లను ఇంటింటికి పంపిణీ చేస్తున్నామన్నారు.

ప్రజాశక్తి యంత్రాంగం